సీఎం వ్యాఖ్యలపై భగ్గుమన్న బీఆర్ఎస్

- దిష్టిబొమ్మల దహనం
- అన్ని చోట్లా నిరసన కార్యక్రమాలు
- రేవంత్, బట్టి విక్రమార్క మహిళలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డిని ఉద్దేశించి అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై పార్టీ నాయకులు, కార్యకర్తలు మండిపడ్డారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గురువారం సీఎం దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైపోతారని, వాళ్లు ముంచుతారని, జీవితం బస్టాండ్ పాలవుతుందని అసెంబ్లీ సాక్షిగా కనీస సోయిలేకుండా సీఎం తనస్థాయిని మరిచి మాట్లాడటం యావత్ మహిళా లోకాన్ని కించ పరచడమేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వారికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాగా, ఆయా చోట్ల సీఎం దిష్టిబొమ్మలను దహనం చేయనీయకుండా పోలీసులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టులు చేశారు.

- మంచిర్యాలటౌన్/బెల్లంపల్లి/చెన్నూర్/కోటపల్లి/జైనూర్/కాగజ్‌నగర్/మందమర్రి, ఆగస్టు 1

చెన్నూర్‌లో నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

కాగజ్‌నగర్ : నాయకుల నిరసనను విరమింపజేస్తున్న పోలీసులు

- మంచిర్యాల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆధ్వర్యంలో ఓవర్ బ్రిడ్జి వద్ద రాస్తారోకో చేపట్టారు. బీఆర్ఎస్ యూత్‌నాయకులు సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఐబీ చౌరస్తాలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ముందుగా పిలుపునిచ్చిన బీఆర్ఎస్ నాయకులు.. పోలీసుల మోహరింపు కారణంగా ఓవర్‌బ్రిడ్జి వద్దకు వెళ్లి, రాస్తారోకో చేశారు. మరోవైపు బీఆర్ఎస్ యూత్‌నాయకులు ఐబీ నుంచి బస్టాండ్ వెళ్లే దారిలో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దివాకర్‌రావు మా ట్లాడారు. మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్ఎస్ నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, అంకం నరేశ్, ఎర్రం తిరుపతి, సుంకరి రమేశ్, శ్రీరాముల మల్లేశ్, తాజుద్దీన్, శ్రీపతి వాసు, జూపాక సుధీర్, గట్ట య్య, అక్కూరి సుబ్బయ్య, సత్తయ్య, మధు, వంశీ తదితరులు పాల్గొన్నారు.
- బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద సీఎం దిష్టిబొమ్మ దహనానికి బీఆర్ఎస్ నాయకులు యత్నించగా, వన్‌టౌన్ పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వానికి, సీఎంకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నాయకత్వం వహించారు. నా యకులు వెంకటరమణ, శ్రావణ్, సాజన్, సాజిద్, అలీ, సత్యనారాయణ, సుందర్‌రావు, విజయ్, కిరణ్, అరుణ్ పాల్గొన్నారు.
- చెన్నూర్ పట్టణంలో నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. అయితే నిరసనలో పాల్గొనకుండా పోలీసులు ముందస్తుగా బీఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. అయినా మిగతా బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, కౌన్సిలర్ రేవెల్లి మహేశ్, బీఆర్ఎస్ పార్టీ భీమారం మండలాధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అర్నె సమ్మయ్య, భీమారం మాజీ వైస్ ఎంపీపీ సమ్మయ్య, నాయకులు మేడ సురేశ్‌రెడ్డి, జడల మల్లేశ్, తగరం చిరంజీవి, వీరమల్ల రాము, ప్రశాంత్, సంపత్, కొండపర్తి వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు. పోలీసులు ముందస్తుగా మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు తుమ్మ రమేశ్, దోమకొండ అనిల్, వేల్పుల సుధాకర్, జగన్నాథుల శ్రీను, బీఆర్ఎస్ నాయకులు రాజా రమేశ్, రాంలాల్ గిల్డా, పెండ్యాల లక్ష్మణ్, నాయిని సతీశ్, షఫీ, అరీఫ్, బోగె భారతి, ముత్యాల సత్యవతిని అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
- కోటపల్లి మండలంలో యూత్ అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్ ఆధ్వర్యంలో సీఎం, డిప్యూటీ సీఎం దిష్టిబొమ్మలను దహనం చేయకుండా పోలీసులు బీఆర్‌శ్రీస్ నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేశారు. విద్యాసాగర్‌తో పాటు, మండల నాయకులు కొట్టె నారాయణ, శేగం లస్మయ్య, రాళ్లబండి శ్రీనివాస్ స్టేషన్‌కు తరలించారు. పారుపల్లి వద్ద నాయకులు రేవంత్ దిష్టి బొమ్మను దహనం చేశారు. నాయకులు పెర్క రమేశ్, గుగ్లోత్ బాపు నాయక్, నూతన్, గుగ్లోత్ రాజేశ్, పూరెళ్ల మహేశ్, అస్తబాపు, తాళ్లపెల్లి బాపు, ఆలుగామ సారయ్య, ఏల్పుల అశోక్, గడల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- జైనూర్ మండల కేంద్రంలో నిర్వహించిన రాస్తారోకోలో పార్టీ మండలాధ్యక్షుడు ఇంతియాజ్ లాలా, సీనియర్ నాయకులు మెస్రం అంబాజీరావ్, మండల మాజీ వైస్ చైర్మన్ చిర్లె లక్ష్మణ్, సిర్పూర్(యూ) మండలాధ్యక్షుడు తొడసం ధర్మారావ్, మాజీ సర్పంచులు మెస్రం రాహుల్, కేశవ్‌రావ్, నాయకులు సిద్ధార్థ్ సాన్‌కాంబ్లె తదితరులు పాల్గొన్నారు.
- కాగజ్‌నగర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ కన్వీనర్ తాండ్ర వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కమలా, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ శ్యాంరావు, నాయకులు అంబాల ఓదెలు, రాజ్‌కుమార్, ఆవుల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
- మందమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలో బీఆర్ఎస్ నాయకులు గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రాజారమేశ్, పట్టణాధ్యక్షుడు జె రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బడికెల సంపత్ కుమార్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు బండారు సూరిబాబు, కొంగల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేశ్, ఈశ్వర్, మద్ది శంకర్, భూపెల్లి కనకయ్య, పల్లె నర్సింగ్, సీపెల్లి సాగర్, బెల్లం అశోక్, తోట సురేందర్, భట్టు రాజ్‌కుమార్, పాణి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సంబురాలు

నస్పూర్, ఆగస్టు 1 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పునివ్వడంతో గురువారం మంచిర్యాలలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, నాయకులు శ్రీపతి, దశరథం, వెంకటేశ్, సారంగం, సత్యం, శ్రీనివాస్, ప్రవీణ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, ఆగస్టు 1 : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్ మాదిగ, నాయకులు దాసరి శంకర్ మాదిగ, లంక లక్ష్మణ్ మాదిగ, దాసరి రాయమల్లు మాదిగ, గొడిసెల కళ్యాణ్ మాదిగ, గొడిసెల అజయ్ మాదిగ, సురేందర్ మాదిగ, సురేందర్ మాదిగ పాల్గొన్నారు.

జన్నారం, ఆగస్టు 1 : మాదిగ దండోరా నాయకులు, యువకులు జన్నారం ప్రధానరోడ్డుపై ర్యాలీ తీశారు. ధర్మారం చౌరస్తా వద్ద, అంబేద్కర్ విగ్రహం ఎదుట, పొనకల్ చౌరస్తాలో దండోరా నాయకులు మామిడిపెల్లి ఇందయ్య, దుమల్ల రమేశ్, ప్రవీణ్, ప్రశాంత్, శివ, జిలుక రవి పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, ఆగస్టు 1 : లక్షెట్టిపేట పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ, అంబేద్కర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నాయకులు శనిగారపు లింగన్న, రాజన్న, నారాయణ, ధర్మయ్య, సంజీవ్, వెంకటేశ్, సత్తయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సీసీసీ నస్పూర్, ఆగస్టు 1 : మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో సీసీసీ టౌన్‌షిప్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్‌మాదిగ, అంబేద్కర్ సంఘం నాయకులు కొప్పర్తి రాజం, కొండ్ర లింగయ్య, ఇరికిళ్ల పురుషోత్తం, కొయ్యల కొమురయ్య, అందె చంద్రయ్య, తదితర నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఎంహెచ్‌డీ జిల్లా అధ్యక్షుడు కడారి రమేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాతరి కిరణ్, పట్టణాధ్యక్షుడు అట్కాపురం సమ్మయ్య, నాయకులు కొండ్ర ఉదయ్, వడ్లకొండ సంజయ్, దాసరి బాలయ్య, సీపెల్లి సాజన్, సంజయ్, బొల్లి బాబన్న, అట్కాపురం సురేశ్ మాదిగ పాల్గొన్నారు.

చెన్నూర్, ఆగస్టు 1 : చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా ఇన్‌చార్జి తగరం మధురాజ్, పలువురు మాదిగ ఉప కులాల నాయకులు పాల్గొన్నారు.

భీమారం, ఆగస్టు 1 : భీమారం బస్టాండ్ వద్ద జిల్లా సీనియర్ నాయకుడు గాలిపల్లి సత్యనారాయణ, మాదిగా విద్యార్థి నిరుద్యోగులు గాలిపల్లి నాగభూషన్, గాలిపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, కాంగ్రెస్ మండల నాయకుడు పొడెటి రవి, తగురం మొండయ్య, తగరం రాజ్ కుమార్, వేల్పుల సతీశ్, జంగపల్లి పున్నం, జంగపల్లి చంద్రయ్య, సుందిల్ల మల్లేశ్, ఆరెపల్లి రాజాబాపు, నాయకులు ఆత్కూరి రాము, చింతం తిరుపతి, దుర్గం రాజు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 1 : జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రావు చౌక్ నుంచి గాంధీ చౌక్, వివేకానంద చౌక్ మీదుగా, అంబేద్కర్ చౌక్ వరకు భారీ ర్యాలీ తీశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సతీశ్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, ఆగస్టు 1 : మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రాయ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు గోగుర్ల పోచయ్య, సీనియర్ నాయకుడు నందిపేట రామయ్య, ఇప్ప శ్రీనివాస్, ఇప్ప శంకర్, గోలేటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడద నివారించాలి

మందమర్రి, ఆగస్టు 1 : మందమర్రి మున్సిపాలిటీలో వీధి కుక్కలతో పాటు పందులు, దోమల బెడద నివారించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. గురువారం మున్సిపల్ ఏఈ అచ్యుత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్‌కు వినతి పత్రం అందజేశారు. కుక్కలు, పందులు ఇంటి పరిసరాల్లో సంచరించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రాజా రమేశ్, పట్టణాధ్యక్షుడు జె రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు బండారు సూరిబాబు, కొంగల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేశ్, ఈశ్వర్, మద్ది శంకర్, తోట సురేందర్, భట్టు రాజ్‌కుమార్, సీపెల్లి సాగర్, బెల్లం అశోక్, పల్లె నర్సింగ్, పూసాల ఓదెలు, భూపెల్లి కనకయ్య పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 1 : ప్రభుత్వం చేపట్టిన సంపద వనాల ద్వారా మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ పేర్కొన్నారు. ఆసిఫాబాద్ మండలం పాడిబండ గ్రామపంచాయతీ పరిధి వట్టివాగు వద్ద గల సంపద వనాలను గురువారం ఆకస్మికంగా సందర్శించారు. మొక్కల ఎదుగుదల అధికంగా ఉంటుందని, అధిక మొత్తంలో పెంపకానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి, గ్రంథాలయ ప్రహరీ పనులను పరిశీలించారు. పాఠకులు, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డీటీ, మండల పంచాయతీ అధికారి, టీజీడబ్ల్యూ ఐడీసీ జేఈ శశిధర్, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్, ఆగస్టు 1 : పెంచికల్‌పేట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ కొమురయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఏఎస్ఐ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్, ఆగస్టు 1: క్యాతనపల్లి మున్సిపాలిటీ 2వ వార్డులో కౌన్సిలర్ సుధాకర్ ఆధ్వర్యంలో ఇంటింటా మొక్కలు పంపిణీ చేశారు. వార్డు ఆఫీసర్ నరేందర్, ఆర్పీ ముంతాజ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

వాంకిడి, ఆగస్టు 1 : వాంకిడి పోలీస్‌స్టేషన్ ఆవరణంలో సీఐ శ్రీనివాస్, ఎస్ సాగర్ ఆధ్వర్యంలో 60 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిర్పూర్(యూ) ఆగస్టు 1 : పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఈజీఎస్ సిబ్బందితో సీఐ అంజయ్య 200 మొక్కలు నాటారు. ఎస్ఐ మాధవ్ గౌడ్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో కృష్ణ, టీఏలు తనాజీ, కానక విలాస్, తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

భర్తను హత్యచేసిన భార్య

దహెగాం, ఆగస్టు 1 : వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భర్తను భార్య హత్యచేసిన సంఘటన దహెగాంలో చోటుచేసుకున్నది. గురువారం భార్య, ప్రియుడిని అరెస్ట్‌చేయగా, దహెగాం పోలీస్‌స్టేషన్‌లో కాగజ్‌నగర్ రూరల్ సీఐ రాంబాబు వివరాలు వెల్లడించారు. పెంచికల్‌పేట మండలం ఎల్లూరుకు చెందిన సుజాత, దహెగాంకు చెందిన బండ మల్లేశ్‌కు 13 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. ఏడేళ్లపాటు సంసారం సాఫీగానే సాగింది. వీరి ఇంటి సమీపంలో ఉన్న గుర్లె రాజు వ్యవసాయం చేస్తుండేవాడు. ఆయన పొలంలో వ్యవసాయ పనులకు సుజాత కూలికి వెళ్లేది. అదే క్రమంలో ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం ఎర్పడింది. గతేడాది మల్లేశ్‌కు విషయం తెలియడంతో తరచూ మద్యం తాగి వచ్చి, భార్యతో గొడవపడేవాడు. కొద్దిరోజులు విడిపోయి ఉన్నారు. పెద్ద సమక్షంలో పంచాయితీ పెట్టి, ఇద్దరికీ ఏకం చేశారు. అయినా సుజాతలో మార్పురాలేదు. జూలై 25న మరోసారి భార్యాభర్తలు గొడవపడ్డారు. ఈ క్రమంలో తన వివాహేతర సంబంధానికి మల్లేశ్ అడ్డువస్తున్నాడని, ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలని సుజత నిర్ణయించుకున్నది. ప్రయుడు గుర్లె రాజు ప్రోత్సాహంతో మల్లేశ్ గొంతునులిమి హత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ దవాఖానకు తరలించి, చికిత్స అందించి ఇంటికి తీసువచ్చారు. 28న తీవ్ర అస్వస్థతకు గురవగా, కుటుంబ సభ్యులు మంచిర్యాలకు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో మల్లేశ్ మృతి చెందాడు. మల్లేశ్ సోదరుడు సత్తయ్య ఫిర్యాదు మేరకు సుజాత, గుర్లె రాజును అరెస్ట్ చేసి, రిమాండ్ తరలించినట్లు సీఐ తెలిపారు.

సైన్స్ ల్యాబ్ ప్రారంభం

దండేపల్లి, ఆగస్టు 1 : గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో 'బడి బాగులో నేను సైతం' కార్యక్రమానికి స్పందన లభిస్తున్నది. గురువారం దాతల సాయంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్‌ను ఎస్ఐ ఉదయ్‌కిరణ్ ప్రారంభించారు. హెచ్ఎం బొలిశెట్టి బుచ్చన్న, సెక్టోరియల్ అధికారి యశోద, సీఆర్పీ సురేందర్, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

బెల్లంపల్లి, ఆగస్టు 1 : రాష్ట్ర బడ్జెట్‌లో బెల్లంపల్లి నియోజకవర్గానికి నిధులు కేటాయించకపోవడం ఎమ్మెల్యే గడ్డం వినోద్ అసమర్థతకు నిదర్శనమని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకటకృష్ణ ఆరోపించారు. ఈ మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, నాయకులు ఏముర్ల ప్రదీప్, దార కల్యాణి, అడిచర్ల రాంచందర్, సల్లం సుమలత, మామిడి విగ్నేశ్, గుండా బాలకృష్ణ, అరికెల శంకర్, బొమ్మెలి శ్రావణ్, సాయితేజ, సాయిచరణ్, అంజి, వంశీ పాల్గొన్నారు.

తల్లడిల్లిన శునకం


మృతి చెందిన శునకం వద్ద తిరుగుతున్న మరో శునకం

కాసిపేట, ఆగస్టు 1 : రోడ్డు ప్రమాదంలో ఓ శునకం మరణించగా, మరో శునకం గంటల తరబడి దాని చుట్టూ తిరుగుతూ తల్లడిల్లిన ఘటన బెల్లంపల్లి మండలం సోమగూడెం సల్ల మల్లన్న అండర్ రహదారిపై గురువారం చోటుచేసుకున్నది. ఉదయం రెండు శునకాలు రోడ్డు దాటుతున్నాయి. ఈ క్రమంలో ఓ వాహనం ఢీకొట్టగా, శునకం అక్కడికక్కడే మృతి చెందింది. మరో కుక్క దాని వద్దే గంటల తరబడి వేచి చూస్తూ తల్లడిల్లింది. వాహనాలు దానిపై నుంచి వెళ్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేసింది. కాకులు వచ్చి వాలే ప్రయత్నం చేయగా, దగ్గరికి రాకుండా కాపలా కాసింది. తన స్నేహితుడి చుట్టూ తిరుగుతూ లేపే ప్రయత్నం చేయగా, ఆ దారిలో వెళ్తున్న వారంతా చూసి అయ్యో పాపమని జాలి పడడం కనిపించింది.

తహసీల్దార్‌కు సన్మానం

రెబ్బెన, ఆగస్టు 1 : రెబ్బెన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్‌రావును గురువారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, మాజీ ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, మాజీ వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సంగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు బొమ్మినేని అహల్యాదేవి, బుర్స పోశమల్లు, భగవాన్, నాయకులు పందిర్ల మధునయ్య, దుర్గం తిరుపతి, లావుడ్య సుబ్బారావు, ఇంగు మల్లేశ్, తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, దుర్గం భరద్వాజ్, జుమ్మిడి అనందరావు, మన్యం పద్మ, దుర్గం రాజేశ్, దోబె విలాస్, దాగం దామోదర్, బట్టి ప్రభాకర్, భుజంగ్‌రావు, శ్రీనివాస్, శ్రీశైలం పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కాసిపేట, ఆగస్టు 1 : తపాలా శాఖ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి సబ్ డిజినల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ విక్రం పేర్కొన్నారు. మండలంలోని గట్రావ్‌పల్లిలో పలువురికి గురువారం పోస్టల్ పొదుపు ఖాతాలు తెరిచి, అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గణపతి పటేల్, అచ్యుత్‌రావు పటేల్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ భూమన్న, మెయిల్ ఓవర్సీర్ మధూకర్, దేవాపూర్ సబ్ మాస్టర్ శంకర్, బీపీఎం సురేశ్, అముల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారి పర్యటన

కన్నెపల్లి, ఆగస్టు 1 : భీమిని మండలం రాంపూర్, బిట్టూరుపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో గురువారం మండల ప్రత్యేకాధికారి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, నర్సరీలను, అనంతరం ఫర్టిలైజర్ దుకాణాలు, రేషన్‌షాపులు, గ్రామీణ బ్యాంకులను సందర్శించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులున్నారు.

తహసీల్దార్‌కు వినతి

దండేపల్లి, ఆగస్టు 1 : దండేపల్లిలో నూతనంగా జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం అందించారు. 2004లో కళాశాల ఏర్పడిందని, నేటికీ రేకుల షెడ్డులోనే కొనసాగిస్తున్నారని జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు వరుణ్ సందేశ్, అఖిల్, విష్ణువర్ధన్, శివ, కృష్ణ, అక్షియ, పవిత్ర, వైష్ణవి, శాన్విత, అర్చన, శివాని, విద్యార్థులున్నారు.

పశువులను రోడ్లపై వదలొద్దు

మందమర్రి, ఆగస్టు 1 : పశువులు రోడ్లపై, వీధుల్లో సంచరించకుండా యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే గోశాలకు తరలిస్తామని మందమర్రి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ప్రధాన రహదారులు, వీధులోల పశువులు సంచరించడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవడంతో పాటు, వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వాంకిడి, ఆగస్టు 1 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం పట్టుకుననట్లు వాంకిడి ఎస్ఐ సాగర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పెద్దవాగు నుంచి రెండు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా, పోలీస్ స్టేషన్ సమీపంలో వాహనాల తనిఖీల్లో భాగంగా పటుటకొని, తహసీల్దార్ రియాజ్ అలీకి సమాచారం అందించామన్నారు.

భూమి పూజ

పెంచికల్ పేట్, ఆగస్టు 1 : జిల్లెడ గ్రామంలో కుమ్రం భీం విగ్రహ ఏర్పాటుకు గ్రామస్తుల ఆధ్వర్యంలో గురువారం గ్రామ అధ్యక్షుడు తలాండి మధుకర్ భూమి పూజ చేశారు. మాజీ సర్పంచ్ ఈశ్వరీబాయి, గ్రామస్తులు గురుదాస్, మడే సత్యవత్, మారుతి, ధర్మయ్య, వసంత్, గుండాజి, సంతోష్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

డీసీఈబీ కమిటీ సభ్యుడిగా ఇష్తేఖర్ అలీ


ఇష్తేఖర్ అలీ

చెన్నూర్, ఆగస్టు 1 : జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ) కమిటీ సభ్యుడిగా చెన్నూర్ పట్టణానికి చెందిన న్యూస్లేట్ హైస్కూల్ కరస్పాండెంట్ ఇష్తేఖర్ అలీని నియమిస్తూ డీఈవో గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. డీఈవో యాదయ్య, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా అధ్యక్షుడు అజీజ్, అసోసియేట్ అధ్యక్షుడు ఉపేందర్, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, చెన్నూర్ మండలాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, కార్యదర్శి ఖాజా ఖంరుద్దీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టరేట్ ఏవోగా ప్రమోద్

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 1 : కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ప్రమోద్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కాగజ్‌నగర్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రమోద్ కుమార్‌ను కలెక్టరేట్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు అందాయి.

ఒకరి అదృశ్యం

వాంకిడి, ఆగస్టు 1 : తాగుడుకు బానిసైన మండలంలోని ఖిరిడి గ్రామానికి చెందిన వడాయి వెంకటేశ్.. భార్య ఇందిరాబాయితో గొడవపడి కనిపించకుండా పోయాడని వాంకిడి ఎస్ఐ సాగర్ తెలిపారు. వ్యవసాయం చేసే వెంకటేశ్ తాగుడుకు బానిసయ్యాడు. భార్య ఇందిరాబాయితో నిత్యం గొడవపడేవాడు. జూలై 30న ఉదయం 8 గంటలకే తాగివచ్చాడు. భార్య నిలదీయడంతో కొట్టేందుకు వచ్చాడు. ఇద్దరు కొడుకులు విడిపించారు. అదే రోజు సాయంత్రం ఇంట్లో బీరువా తాళం పగలగొట్టి, రూ.8 వేలు, రెండు రెండు తులాల బంగారం తీసుకొని వెంకటేశ్ వెళ్లిపోయాడు. ఎంతవెతికినా ఆచూకీ దొరకలేదు. భార్య ఇందిరాబాయి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెపారు.

ఒకరిపై కేసు

కాగజ్‌నగర్, ఆగస్టు 1 : కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన సొదం రజితపై దురుసుగా ప్రవర్తించిన అబ్దుల్ సలీం అలియాస్ అన్నుబాయ్‌పై గురువారం కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ శంకర్ తెలిపారు. బుధవారం రాత్రి పట్టణంలోని హనుమాన్ ఆలయ సమీపంలో కూరగాయలు విక్రయిస్తున్న రజితతో అబ్దుల్ సలీం అనుచితంగా ప్రవర్తించాడు. మొబైల్ నంబర్ ఇవ్వాలని, లేకపోతే చంపేస్తానని బెదిరించాడని ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాల సందర్శన

జైపూర్, ఆగస్టు 1 : మండలంలోని కుందారం, కిష్టాపూర్, వేలాల గ్రామాలను గురువారం మంచిర్యాల జడ్పీ సీఈవో గణపతి సందర్శించారు. వేలాల ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట గది, వసతులను పరిశీలించారు. కుందారం తెలంగాణ గ్రామీణ బ్యాంకును సందర్శించారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో బాపు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు పేరు తేవాలి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 1 : నెట్ బాల్ క్రీడల్లో రాణించి, జిల్లాకు పేరు తేవాలని నెట్‌బాల్ జిల్లా అధ్యక్షుడు అలీబీన్ అహ్మద్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన నెట్ బాల్ పోటీల్లో జాతీయస్థాయిలో రాణించి, సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారులు కీర్తన, ప్రణీత్‌ను గురువారం సన్మానించారు. కార్యక్రమంలో నెట్ బాల్ జిల్లా సెక్రటరీ తిరుపతి, కోచ్‌లు హరీశ్, ప్రభాకర్, ఏడుకొండలు తదితరులున్నారు.

విద్యార్థులకు అవగాహన

దండేపల్లి, ఆగస్టు1 : గుడిరేవు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎస్ఐ ఉదయ్‌కిరణ్ అవగాహన కలిగించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, సిబ్బంది ఉన్నారు.

శుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న మహిళా మండలి అధ్యక్షురాలు ప్రీతి జోషి

కాసిపేట, ఆగస్టు 1 : బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ప్రేరణ మహిళా అధ్యక్షురాలు ప్రీతి జోషి సూచించారు. దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం డీఏవీ ఓరియంట్ ధ్యాన్ మందిర్ స్కూల్‌లో విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ చేశారు. ఓరియంట్ ప్రేరణ మహిళా మండలి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తవక్కల్ పాఠశాలలో బోనాలు

బోనాల ఊరేగింపులో చిన్నారులతో చైర్మన్ అజీజ్

మందమర్రి, ఆగస్టు 1 : మందమర్రి మున్సిపాలిటీ పరిధి పాతబస్టాండ్ ఏరియాలోని తవక్కల్ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం ఆషాఢ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. చైర్మన్ ఎండీ అజీజ్ పాతబస్టాండ్ చౌరస్తాలో ఊరేగింపును ప్రారంభించగా, పాఠశాల వరకు సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాలు ఎత్తుకొని, పోతరాజుల వేషాధారణలో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ఆవరణలో చైర్మన్ అజీజ్.. విద్యార్థులకు బోనాల విశిష్టతను వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో..

లక్షెట్టిపేట, ఆగస్టు 1: లక్షెట్టిపేట పట్టణంలో శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ అశ్విని, కో-ఆర్డినేటర్ జయ, అకౌంటెంట్ సురేశ్, సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


సాయం అందిస్తున్న 1990-91 బ్యాచ్ స్నేహితులు

రామకృష్ణాపూర్, ఆగస్టు 1 : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి 7వ వార్డుకు చెందిన నల్లాల రమణ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబానికి రామకృష్ణాపూర్ జడ్పీ హైస్కూల్ 1990-91 పదో తరగతి పూర్వ విద్యార్థులు గురువారం రూ.10 వేల సాయం అందించారు.

గ్రామీణ క్రీడాకారులు రాణించాలి

బెల్లంపల్లి, ఆగస్టు 1 : క్రికెట్‌లో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ప్రతిభతో రాణించాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పేర్కొన్నారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఏఎంసీ గ్రౌండ్‌లో జిల్లాస్థాయి అండర్-19, 23 విభాగాల్లో ఎంపికపోటీలను ప్రారంభించారు. ఐపీఎల్ లాంటి పోటీలు ఎంతో ప్రాచుర్యం పొందాయని, ఈ ప్రాంతం నుంచి క్రీడాకారులు పాల్గొనేందుకు కృషిచేయాలని కోరారు. ఏసీపీ కాసేపు క్రికెట్ ఆడి, అక్కడివారిని ఉత్సాహపరిచారు. నాయకులు నాతరి స్వామి, ప్రభాకర్, క్రికెట్ అసోసియేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, కోచ్‌లు జాడి శేఖర్, అల్లం గౌతమ్, పీఈటీలు ఇమాన్యుయెల్, అజీజుద్దీన్, శ్రీకాంత్, గోకులు పాల్గొన్నారు.

కలప పట్టివేత

జన్నారం, ఆగస్టు 1 : తాళ్లపేట రేంజ్ పరిధిలో అక్రమంగా టేకు కలప తరలిస్తుండగా, ఊట్ల గ్రామం వద్ద పట్టుకున్నట్లు రేంజ్ ఆఫీసర్ సుష్మారావు తెలిపారు. బుధవారం రాత్రి సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా, గమనించిన స్మగ్లరు 11 దుంగలను అక్కడే వదిలేసి పరారైనట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ టింబర్ డిపోకు తరలించినట్లు చెప్పారు.

తల్లిపాలే బిడ్డకు అమృతం

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 1 : పుట్టిన బిడ్డకు తల్లిపాలే అమృతమని మంచిర్యాల ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో అనిత అన్నారు. జిల్లా కేంద్రంలోని చున్నంబట్టివాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో విజయలక్ష్మితో కలిసి వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సులోచన, దేవి, జ్యోతి, పోషన్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ రజిత, ప్రాజెక్ట్ అసిస్టెంట్ శ్యామల, డెమో వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

చెన్నూర్ రూరల్, ఆగస్టు 1 : మండలంలోని ఎర్రగుంటపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతను సంగం పద్మ వివరించారు.

కోటపల్లి, ఆగస్టు 1 : వెలమపల్లి, దేవులవాడ, లక్ష్మీపూర్‌ల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు ఇందిరా, రాజేశ్వరి, సత్యవతి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, ఆగస్టు 1 : మండలంలోని బారేగూడ అంగన్‌వాడీ కేంద్రం-1లో నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీవో సురేఖ, సూపర్‌వైజర్ సరోజిని, అంగన్‌వాడీ టీచర్ సుమిత్ర, లక్ష్మి, తారా, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

జన్నారం, ఆగస్టు 1 : మండలంలోని రోటిగూడలో లక్షెట్టిపేట ఐసీడీఎస్ సీడీపీవో రేష్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, పిల్లలతో ర్యాలీ తీశారు. సూపర్‌వైజర్ పద్మ, పోషన్ అభయాన్ లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ నవలీల, అంగన్‌వాడీ కార్యకర్త తిరుమల, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

కాసిపేట, ఆగస్టు 1 : ధర్మారావుపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ టీచర్ రజినీ, ఆయా లళిత, గర్భిణులు, బాలింతలు, తలులలలు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, ఆగస్టు 1 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ విజయలక్ష్మి, ఎస్ఎస్ఎఫ్‌పీ కో ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, మండల సూపర్‌వైజర్ ఎం శంకరమ్మ, అంగన్‌వాడీ టీచర్ శ్యామల, ఆశ కార్యకర్తలు నిర్మల, లక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రజలకు క్షమాపణ చెప్పాలి

కాగజ్‌నగర్, ఆగస్టు 1 : సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ట్రేడ్ యునియన్ కో కన్వీనర్ అంబాల ఓదెలు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిధులు కేటాయింపులో వివక్షచూపిన కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలేగానీ, నియోజకవర్గాన్ని మహారాష్ట్రలో కలపాలని అసెంబ్లీలో చెప్పడం సరికాదని మండిపడ్డారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపిందని ఆరోపించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న HIV ఎయిడ్స్ నివారణ కార్యక్రమము (టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్) మంచిర్యాల సైట్‌లో పనిచేయడానికి ప్రాజెక్ట్ మేనేజర్ ఒకరు కావలెను. (అర్హత: M.S.W) లేదా M.A సోషియాలజీ, సాలరీ: 21,000/-TA 1400 మరియు మంచిర్యాల & చెన్నూరు సైట్‌లో పనిచేయడానికి ఔట్ రీచ్ వర్కర్లు 5 మంది అర్హత: Inter Pass గౌరవ వేతనం 10,500 + TA 1500 & మహిళ పీర్ ఎడ్యుకేటర్‌లు (10th P/F) గౌరవ వేతనం 4000+ TA 600 HIV నివారణలో పనిచేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. చివరి తేది: 06-08-2024 సాయంత్రం 5-00 గం||ల వరకు.
సెల్: 9160131143, 8019616823

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాథియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677